www.prajapakasham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 04 | డిసెంబర్ | 2024 పేజీలు 8

## 8న పోటు ప్రసాద్ సంస్మరణ సభ




-హాజరుకానున్న అమర్‌జిత్ కౌర్, కూనంనేని, పువ్వాడ, తమ్మినేని
-సిపిఐ నేత బాగం

2 లో

# కల్తీ స్వారీ..ఆరోగ్యం హరీ..!

-70 శాతం తినుబండారాలు కల్తీ
-కూరగాయలపై ప్రమాదకర రసాయనాల పిచికారీ
-విహారంలో ఆహారం... ప్రమాదానికి సంకేతం





**ప్రజాపక్షం/ఖమ్మం :** కల్తీకి అంతు పొంతు లేకుండా పోతుంది. కల్తీ లేని ఆహార పదార్థాల కొనుగోలు అంత తేలిక కాదు. ముఖ్యంగా ఆహార పదార్థాలలో కల్తీ ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసి ఆసుపత్రుల పాలు చేస్తుంది. కల్తీ నివారణలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. తీసుకునే ఆహారంపై ఆరోగ్యం ఆధారపడిన నేపథ్యంలో ఇంట్లో తిన్నా కల్తీల కారణంగా అనారోగ్యం పాలవుతున్నారు. ముఖ్యంగా వంట నూనెలు తీవ్రమైన కల్తీకి గురవుతున్నాయి. రకరకాల బ్రాండ్లతో వచ్చే నూనెలకు సంబంధించి ఒక ప్యాకెట్ బావుంటే మరో ప్యాకెట్ విపరీతమైన పొగ రావటం లేదంటే బుస్సున పొంగటం జరుగుతుందని వినియోగదారులు వాపోతున్నారు. ఒకే సంస్థకు చెందిన రెండు ప్యాకెట్లు వేర్వేరుగా పనిచేయటం కేవలం కల్తీ కారణంగానే అనే భావన వినియోగదారుల్లో

మిగతా 2లో..

### రాకాసి తండాను పరిశీలించిన

# కేంద్ర బృందం

మంచినీటి సరఫరా పైప్ లైన్లను పరిశీలించిన బృందం



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** సెప్టెంబర్ మొదటి వారంలో తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాతో పాటు తిరుమలాయపాలెం మండలంలోని రాకాసి తండా పలు గ్రామాల్లో భారీ వర్షాలకు భారీ నష్టం వాటిల్లింది రాకాసి తండాలో ఇండ్లు పంట పొలాలు రోడ్లు పశువుల తో పాటు సర్వం వరద ఉధృతిలో కొట్టు పోగా నిరాశలుగా ఉన్న రాకాసి తండా ప్రజల కష్టాలను నేరుగా చూసిన స్థానిక అధికారులు తాహసిల్దార్ పి.వి రామకృష్ణ ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్ ఎస్సై కూచిపూడి జగదీష్ రాకాసి తండా పరిస్థితిని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలియజేయడంతో వరదలో చిక్కుకున్న రాకాసి తండా గ్రామస్తులను ఎన్‌డిఆర్ఎఫ్ బృందాల ద్వారా సురక్షితంగా ప్రజలను ఒడ్డుకు చేర్చి

మిగతా 2లో..

# రైతులు నేరుగా వ్యాపారం చేసుకునేలా చర్యలు

అభివృద్ధి పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కూరగాయలు పండించే రైతులు నేరుగా వచ్చి రైతు బజార్‌లో వ్యాపారం చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 44వ డివిజన్ భక్తరామదాసు కళాక్షేత్రం పక్కన ఉన్న పాత అగ్రికల్చర్ మార్కెట్ స్థలం నందు మున్సిపల్ సాధారణ నిధులు రూ. 41.50 లక్షలతో నిర్మించనున్న షెడ్లు, ప్లాట్ ఫామ్ నిర్మాణ

మిగతా 2లో..

### సంక్షేమంతో పాటు

# అభివృద్ధికీ ప్రాధాన్యత

పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** సంక్షేమంతో పాటు అభివృద్ధికీ ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.ప్రజా పాలన ప్రారంభమై ఏడాది కావస్తున్న సందర్భంగా మంగళవారం జూలూరుపాడు మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,

మిగతా 2లో..

# కల్తీ స్వారీ..ఆరోగ్యం హరీ..!

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తమవుతుంది. పప్పులు, నూనెలు సహా పలు ఆహార పదార్థాలు కల్తీకి గురవుతుండడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవలి కాలంలో హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార పదార్థాలను తీసుకునే కల్చర్ పెరిగింది. లాభాలను ఆశించే నిర్వాహకులు నాణ్యమైన ఆహార పదార్థాలను వాడకపోవటంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఆహార పదార్థాలను నిల్వ చేయటం కూడా అనారోగ్యానికి కారణమవుతుంది. ఆహార తనిఖీ అధికారులు పలు హోటళ్లలో తనిఖీలు నిర్వహించినప్పుడు ఆహార పదార్థాల నిల్వలు పెద్ద మొత్తంలో బయటపడ్డాయి. ముఖ్యంగా మాంసాహార పదార్థాలను ఎక్కువగా నిల్వ చేస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఇక కూరగాయలకు సంబంధించి త్వరిత గతిన ఎదుగుదల, కాపు వచ్చేందుకు అత్యంత ప్రమాదకరమైన రసాయనాలను వినియోగిస్తున్నారన్నది స్పష్టం. కూరగాయలను నిల్వ ఉంచేందుకు కూడా రసాయనాలను వినియోగిస్తున్నారు. ఆకు కూరలను ఎక్కువగా వినియోగిస్తున్నారు. అయితే ఆకు కూరలు త్వరితగతిన పెరిగేందుకు రసాయనాలను వాడడంతో విషపూరితమవుతున్నాయన్న ఆరోపణలు వినవస్తున్నాయి. రసాయనిక ఎరువులు అధిక మోతాదులో వాడడం, క్రిమి సంహరక మందులను గ్రోత్ ప్రమోటర్స్ విరివిగా వినియోగిస్తున్నారు. ఈ కల్తీల జోరు ఆహార పదార్థాలలో రసాయనాల వాడకం వెరసి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. కల్తీలను అరికట్టి కూరగాయల సాగుకు సంబంధించి రైతులకు మేళకువలు కల్పించి రసాయన ఎరువులు, క్రిమి సంహరక మందులు, గ్రోత్ ప్రమోటర్స్ వాడకాన్ని తగ్గించి ప్రజల ఆరోగ్య రక్షణకు కృషి చేయాలని కోరుతున్నారు.



# సంక్షేమంతో పాటు అభివృద్ధికీ ప్రాధాన్యత

(మొదటిపేజీ తరువాయి)

వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌లు పర్యటించారు. ఈ సందర్భంగా రూ. 3.62 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మంచినేనిపేట తండలో 1 కోటి రూపాయలు, జూలూరుపాడు లో 10 లక్షలు, అనంతారం 2.52 కోట్లతోనిర్మించిన బిటి రోడ్డు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్ర లోనే రైతులకు 2లక్షల రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. సంక్రాంతి కి రైతు భరోసా ఇచ్చి రైతులను ఆదుకుంటామని, పేద, బడుగు, బలహీన వర్గాలకు ఈ నెల 5 నుంచి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తామని, ఇందిరమ్మ రాజ్యంలో మాట ఇస్తే మాట తప్పమని, తప్పక అమలు చేసి తీరుతామన్నారు. మొదటి విడుతలో 4లక్షల 50 వేల ఇండ్లు, నియోజకవర్గంకు 3500 ఇండ్లు అర్హులైన ప్రతి పేదవారికి ఇస్తామని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. గత వైస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం 18.57 లక్షల ఇండ్లు ఇచ్చిన ఘనత కూడా ఇందిరమ్మ రాజ్యంలోనే అన్నారు. రానున్న రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా పెద్ద మనసుతో ప్రజలు దీవించాని ఆయన కోరారు. మాయ మాటలు, కాకి గోల చేసే నాయకులకు కర్రు కాచి ఒకసారి వాత పెట్టినా బుద్ధి రాలేదని మళ్ళీ వస్తే ఎర్రగా కర్రు కాచి వాత పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వరి వేస్తే గత బీఆర్ఎస్ పాలకులు ఉరి అన్నారు. అదే వరి ముద్దు పంట గా రైతులు ప్రోత్సహిస్తుం దన్నారు. వరి కి 500 బోనస్ ఇస్తున్న రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. గత బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు, రూ. 10 వేలు కూడా ఇవ్వలేదని, 10 నెలల ఇందిరమ్మ పాలనలోనే 53 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఎన్నికల హామీలను ఒకవైపు నెరవేరుస్తూనే, ఎన్నికల్లో హామీ ఇవ్వని వాటిని కూడా అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణ ఏర్పడినప్పుడు ధనికంగా రాష్టాన్ని 10 ఏళ్ల కాలంలో కేసిఆర్ 16 వేల కోట్లు వున్న రాష్టాన్ని రూ. 7.19 లక్షల కోట్లు అప్పులు చేస్తే ప్రతినెలా 6500 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లిస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను ఘోరంగా మోసం చేసిందని 10 సంవత్సరాలు పాలనలో ఉన్న బీఆర్ఎస్ రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేకపోయిందని, 10 సంవత్సరాల కాలంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా వారిని కూడా మోసపూరిత మాటలతో మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్, ఆర్డిఓ మధు, తహశీల్దార్ స్వాతి బిందు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొర్రా రాజశేఖర్, లేళ్ళ వెంకట రెడ్డి, జూలూరుపాడు మండల అధ్యక్షులు మంగీలాల్, పలు శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హత్యకేసులో దొరికిన రెండో సెల్‌ఫోన్..!



**ప్రజాపక్షం–నేలకొండపల్లి :** నేలకొండపల్లి దంపతులు హత్య కు సంబంధించిన సెల్ ఫోన్ లు ఎట్టకేలకు రెండు దొరికాయి. దీంతో వాటి ఆధారంగా పోలీసులు దర్యాప్తు వేగం పెంచారు. నేలకొండపల్లి కి చెందిన వెంకటరమణకృష్ణకుమారి లు హత్య కు గురైన విషయం తెలిసిందే. జిల్లా పోలీసులు సవాల్ గా తీసుకుని దర్యాప్తు చేపట్టారు. గత శుక్రవారం చెత్త కుప్పలో మృతుల కు చెందిన సెల్ ను హంతకులు పడేసిన ఘటన చోటు చేసుకుంది. ఆ సెల్ ఆధారంగా పలువురు ను అదుపులోకి తీసుకుని విచారించారు. తాజాగా మృతులలో మరోకరిది సెల్ రహదారి వెంట పడేశారు. ఆ సెల్ ను నేలకొండపల్లి కి చెందిన ఓ వ్యక్తి తన బంధువులకు పంపించారు. వారు ఆ సిమ్ ను తొలిగించి మరో సిమ్ ను వేసి వాడటం ప్రారంభించారు. దీంతో పోలీసులు వెంటనే గుర్తించారు. వారిని ఆదుపులోకి తీసుకుని విచారించారు. ఈ మేరకు నేలకొండపల్లి కి చెందిన బంధువు తమకు ఫోన్ ఇచ్చారని చెప్పటంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. సెల్ ఫోన్‌లో ఉన్న డేటా ప్రకారం వివిధ గ్రామాలకు చెందిన వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. రెండు ఫోన్‌లు కూడ నేలకొండపల్లి లో పడేయటంతో చర్చనీయంగా మారింది. హంతకులు కావాలని పడేశారా లేక...హంతకులు నేలకొండపల్లి కి చెందిన వారా అనే పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మొత్తం మీద మృతులకు చెందిన రెండు సెల్ లు కూడ నేలకొండపల్లి లో ప్రత్యక్షం కావటంతో ప్రజలు భయంతో వణికిపోతున్నారు. ఇప్పటి వరకు పట్టణంలో హత్య లు జరగలేదు. నేలకొండపల్లి కి చెందిన హత్య రాష్టంలో సంచలనం రేపింది. పోలీసులు సెల్ ఫోన్ లు ఆధారంగా దర్యాప్తు ను వేగం పెంచారు. మొత్తం మీద మరో రెండు రోజులలో పట్టుకునే అవకాశం ఉందని తెలుస్తుంది. ఇందు కోసం ఆరు ప్రత్యేక బృందాలు రాత్రింబవళులు శ్రమిస్తున్నారు. జిల్లా పోలీసులు సవాల్ గా తీసుకుని దర్యాప్తు సాగిస్తున్నారు. ఈ రెండు సెల్ ఫోన్ లు ఆధారంగా చాలా వరకు కేసు లో పురోగతి ని సాధించారని తెలుస్తుంది. నేలకొండపల్లి దంపతులు హత్య పై రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పోలీసు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ నేపధ్యంలో విషయం పెద్దగా కాకముందే నింధుతులను వెంటనే అరెస్ట్ చేసేందుకు అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నారు.

# 8న పోటు ప్రసాద్ సంస్మరణ సభ

**ప్రజాపక్షం/ఖమ్మం:** సిపిఐ జిల్లా కార్యదర్శి, దివంగత సిపిఐ నేత పోటు ప్రసాద్ సంస్మరణ సభ ఈనెల ఎనిమిదిన ఉదయం 10 గంటలకు ఎస్ఆర్ కళాశాల పువ్వాడ ఆడిటోరియం (పాత మమత మెడికల్ కళాశాల)లో జరుగుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఈ సంస్మరణ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి, ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి అమర్ జిత్ కౌర్, సిపిఐ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, కె. రామకృష్ణ, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డితో పాటు వివిధ రాజకీయ పక్షాలకు చెందిన జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న కార్యవర్గ, కౌన్సిల్ సభ్యుల సమావేశం మంగళవారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో జరిగింది. బిజి క్లైమెంట్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా పోటు ప్రసాద్ కమ్యూనిస్టు పార్టీకి వివిధ రూపాలలో సేవలు అందించారన్నారు. విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్ నాయకునిగా, ఏఐటియుసి జిల్లా, రాష్ట్ర కార్యదర్శిగా పలు ఉద్యమాలకు నాయకత్వం వహించారని హేమంతరావు తెలిపారు. 2020 ఫిబ్రవరి నుంచి ఖమ్మంజిల్లా సిపిఐ కార్యదర్శిగా విశిష్ట సేవలు అందించిన పోటు ప్రసాద్ నిష్కలంక రాజకీయ నాయకునిగా, ఉద్యమ కారునిగా పేరొందారన్నారు. ఉద్యమ నేతకు నివాళులర్పించేందుకు ఈ సంస్మరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈసమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్‌కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, ప్రజా సంఘాల బాధ్యులు తాటి నిర్మల, గాదె లక్ష్మి నారాయణ, యానాలి సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ, నూనె శశిధర్, నానబాల రామకృష్ణ, శ్రావణ్, ఇటికాల రామకృష్ణ, రవి, నాయకులు అప్పారావు, రమేష్, పలువురు జిల్లా కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నేరుగా వ్యాపారం చేసుకునేలా చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం నగరానికి చుట్టుపక్కల కూరగాయలు పండించే రైతులు నేరుగా మార్కెట్‌కు వచ్చి కూరగాయలు అమ్ముకోవడం వల్ల వినియోగదారులకు, రైతులకు లాభం చేకూరుతుందన్నారు. రఘునాథపాలెం మండలంలో వివిధ గ్రామాల్లో కూరగాయలు పండించే రైతులు నేరుగా వచ్చి మార్కెట్ స్థలం నందు నిర్మిస్తున్న షెడ్లు, ఫ్లాట్ ఫామ్‌లలో కూరగాయలు అమ్ముకోవాలని మంత్రి తెలిపారు. రైతులు నేరుగా కూరగాయలు విక్రయించడం వల్ల ప్రజలకు నాణ్యమైన కూరగాయలు అందుతాయని మంత్రి తెలిపారు. ఎక్కడ దళారులు రావడానికి వీలు లేదని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమజోహరా, ఆర్డీవో నర్సింహారావు, జిల్లా మార్కెటింగ్ శాఖాధికారి ఎంఏ అలీమ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నల్లమల వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు పాలెపు విజయ, రావూరి కరుణ, నాయకులు రావూరి సైదబాబు, గుడిపూడి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాకాసి తండాను పరిశీలించిన కేంద్ర బృందం



(మొదటిపేజీ తరువాయి)

కాపాడారు. అనంతరం మండలంలో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం పర్యటించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది స్పందించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వరదల నష్టానికి తిరుమలయపాలెం మండల వ్యాప్తంగా సుమారు నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేయగా మండలంలో పంట నష్టానికి రెండు కోట్ల 43 లక్షల 22,500 రూపాయల పంట నష్టం రాగా వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లకు 30 లక్షల 51.500 రూపాయలు రాగా పశు నష్టం కింద 58 లక్షల 55 వేల రూపాయలు నష్టపరిహారం అందించింది మంగళవారం కేంద్ర పరిశీలకులు శ్రీ అమిత్ అధికారి నేతృత్వంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత మిషన్ భగీరథ ఇంజనీర్లు విద్యుత్ అధికారులు తో రాకాస తండా గ్రామాన్ని సందర్శించి విద్యుత్ లైన్లు మంచినీటి పైప్లైన్లను పరిశీలించారు. అక్కడ ప్రజలతో మాట్లాడుతూ వారికి ప్రభుత్వం ద్వారా వచ్చిన వరద నష్ట పరిహారం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పరిశీలకులు శ్రీ అమిత్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, మండల పంచాయతీ అధికారి పి.సూర్యనారాయణ, విద్యుత్ శాఖ ఏ.ఈ. భాస్కర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీరయ్య, పంచాయతీ కార్యదర్శి వేణు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విలీన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

## సిసి రోడ్ల శంకుస్థాపనలో మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలో విలీనమైన ప్రాంతాలు, నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఖమ్మం నగరంలోని ఎనిమిదవ డివిజన్ వైఎస్ఆర్ నగర్ కాలనీలో టియుఎఫ్ఐడిసి నిధులు రూ.4.10 కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. వైఎస్ఆర్ కాలనీ ప్రజల అభ్యర్థన మేరకు ఈనాడు కార్యాలయం వద్ద రిక్వెస్ట్ బస్‌స్టాప్, బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్టిసి అధికారులను ఫోన్‌లో ఆదేశించారు. ఎస్ఆర్ గార్డెన్ నుంచి వైఎస్ఆర్ నగర్ కాలనీ వైపు నేరుగా రఘునాథపాలెం మండలానికి వెళ్లే రోడ్డులో బస్సులు లేక విద్యార్థులు, మహిళలకు ఇబ్బందిగా ఉన్నందున ప్రత్యేకంగా బస్సులు వేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్పోరేషన్‌లో విలీనమైన ప్రాంతాలు, నూతనంగా ఇండ్లు నిర్మించుకున్న పేదల కాలనీలలో మౌలిక వసతులు కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని దానిని అమలు చేసేందుకు ముఖ్యమంత్రితో చర్చించి ప్రత్యేకంగా రూ. 100 కోట్ల నిధులు తీసుకు వచ్చామన్నారు. వైఎస్ఆర్ కాలనీలో ప్రజలకు ఉన్న విద్యుత్ కనెక్షన్ల సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సక్రమమైన ఇండ్లకు ఇంటి నెంబర్లను వెంటనే కేటాయించాలన్నారు. గతంలో జరిగిన అక్రమాలు, అరాచకాలపై విచారణ జరిపి న్యాయంగా ఉన్న వారికి తప్పనిసరిగా వసతులు కల్పించాలన్నారు. ఖమ్మం నగరాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. అన్ని డివిజన్లలో సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఆర్డివో జి. నర్సింహారావు, కార్పొరేటర్లు లకావత్ సైదులు, కమర్తపు మురళి, మలీదు వెంకటేశ్వర్లు, కొత్తపల్లి నీరజ, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయి క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యం

## -సిఎం కప్ లోగో, పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** పల్లె నుండి ప్రపంచ స్థాయి వరకు క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా సిఎం కప్‌ను ప్రవేశపెట్టడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఎం కప్ లోగో, పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచ స్థాయి క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా సిఎం కప్‌ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రానున్న కాలంలో ఖమ్మంజిల్లా నుండి ప్రపంచ స్థాయి క్రీడాకారులను తయారు చేయడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గల క్రీడాకారులంతా సిఎం కప్‌లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఆర్డివో జి. నర్సింహారావు, జిల్లా యువజన క్రీడల శాఖాధికారి సునీల్‌రెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసికి మంచి భవిష్యత్

## -విద్యాభివృద్ధిలో పిఎస్ఆర్ ట్రస్ట్ సేవలు అభినందనీయం
## -డిఎంఅండ్‌హెచ్‌వో కళావతి బాయి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఫార్మసికి రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కళావతిబాయి తెలిపారు. ఫార్మసి పూర్తి చేస్తే ఉపాధి దొరకడంతో పాటు సేవా రంగంలో ఉన్న తృప్తి కలుగుతుందన్నారు. పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు తరుపున మంగళవారం కొణిజర్ల మండలం తుమ్మల పల్లికి చెందిన బి ఫార్మసి విద్యార్థిని పందిళ్ల ఉషారాణికి రూ. 20వేల చెక్కును అందజేశారు. పిఎస్ఆర్ ట్రస్టు ఉషారాణికి మూడు సంవత్సరాల నుండి చదువు నిమిత్తం ప్రతి యేటా రూ. 20వేలను అందిస్తుంది. ఈ సందర్భంగా కళావతిబాయి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి పిఎస్ఆర్ ట్రస్టు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఉత్తమ విద్యార్థులకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చదువుకునేందుకు ట్రస్టు దోహదపడుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనపరిస్తే ఉపాధికి కొరత లేదన్నారు. పిఎస్ఆర్ ట్రస్టు విద్యా సేవలో మరింత పురోగమించాలన్నారు. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య మాట్లాడుతూ విద్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన, వివిధ సాంకేతిక కోర్సుల్లో విద్యను అభ్యసిస్తున్న వారికి ఆర్థిక చేయూతనందించేందుకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సైదులు, ఉషారాణి తల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏసిబి టోల్ ఫ్రీ నెంబర్ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) టోల్ ఫ్రీ నెంబర్ 1064 విస్తృత ప్రచారం నిమిత్తం రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో ఆవిష్కరించారు. లంచం ఇవ్వవద్దని, లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖకు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. దేశాభివృద్ధికి అవినీతి ఆటంకమని, అవినీతి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. సమాచారానికి సంబంధించి రాష్ట్ర ప్రధాన కార్యాలయం హైదరాబాద్ ఫోన్ నెంబర్ 9154388989, 04023251555, వాట్సాప్ నెంబర్ 9440446106, ఇమెల్ dg_acb@telangana.gov.in, ఖమ్మం రేంజ్ 9154388981, 08742228663, ఇమెల్ dsp_acb_kmm@telangana.gov.in సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిబి డిఎస్‌పి వై.రమేష్, ఇన్‌స్పెక్టర్ ఎన్. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ రీయంబర్స్‌మెంట్ మంజూరులో జాప్యం తగ్గించాలి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మంజిల్లాలో ఉపాధ్యాయుల మెడికల్ రీయంబర్స్‌మెంట్ మంజూరులో జాప్యం తగ్గించాలని మెడికల్ అడిషనల్ డైరెక్టర్ సంతోష్‌కు పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీయంబర్స్‌మెంట్ బిల్లుల మంజూరులో ఎక్కువ కోతలు విధించడం వల్ల ఉపాధ్యాయులు నష్టపోతున్నారని తెలిపారు. రీయంబర్స్‌మెంట్ మంజూరుకు 15 నుండి 18 నెలలు గడుస్తున్నా మంజూరు చేయడం లేదని ఆయన తెలిపారు. ఎటువంటి లోపాలు లేని బిల్లులను కూడా రిటన్ చేయడం సరికాదన్నారు. అవసరమైతే అదనపు సిబ్బందిని వినియోగించుకుని సకాలంలో బిల్లులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రత్నకుమార్ పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ధర్నా





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ రెండు రోజులు ధర్నా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు సోమవారం, మంగళవారం రెండు రోజులు పాటు మండల కేంద్రం నందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిఆర్‌పిలు, ఐఈఆర్‌పిలు, ఎంఐఎస్‌లు, పిటిఐలు, మేసెంజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎస్ఎస్ఏలో పనిచేస్తున్న ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులరైజ్ చేయడానికి సమయం తీసుకుంటే వెంటనే పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు కె. అనిల్ కుమార్, కె. బాలకృష్ణ, ఎస్‌కె ఇస్మాయిల్, బి. రాంసింగ్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపట్టిన ధర్నాకు అర్బన్ ఎంఈవో కెవి శైలజలక్ష్మి సంఘీభావం తెలిపారు. మంగళవారం ధర్నా శిబిరాన్ని సందర్శించి వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని ఎంఈవో కోరారు. అదేవిధంగా పిఆర్‌టియు రఘునాథపాలెం మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపట్టిన దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఎంతో కాలంగా విద్యాశాఖలో పనిచేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రఘునాథపాలెం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుర్రం కేశవరావు, తుమాటి సైదుబాబు, రాష్ట్ర బాధ్యులు జబ్బార్, రంగారావు, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్, పిఆర్‌టియు బాధ్యులు తిరుపతిరావు, వెంకటకిషోర్, సురేష్, సోమ్లానాయక్, సిహెచ్ వెంకటేశ్వర్లు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ట్రైన్ నుండి మధిర మున్నేటి బ్రిడ్జిపై జారిపడిన వ్యక్తికి గాయాలు



**ప్రజాపక్షం/ మధిర :** కృష్ణ ఎక్స్‌ప్రెస్ డోర్ వద్ద కూర్చొని ప్రయాణిస్తున్న చరణ్ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు మధిర రైల్వే మున్నేటి బ్రిడ్జిపై నుండి నీళ్లలో జారిపడి గాయాలయ్యాయి. గాయాలతో చరణ్ కేకలు వేస్తుండగా రైల్వే ట్రాక్‌మెన్ సిబ్బంది గమనించి ఒడ్డుకు చేర్చి 108ద్వారా మధిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆదిలాబాద్ జిల్లా చెందిన రెల్లసాని సాయిచరణ్‌గా ఆధార్‌కార్డులో ఆధారంగా స్థానికులు గుర్తించారు.

# 'సిఎం కప్' విధివిధానాల వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఈనెల 7వ తేదీ నుండి 12వ తేదీ వరకు జరుగనున్న సిఎం కప్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో మండల అభివృద్ధి అధికారి బి.సురేందర్, అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపిడిఓ సురేందర్ మాట్లాడుతూ ఈనెల 7, 8వ తేదీల్లో గ్రామపంచాయతీ స్థాయిలో, 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మండలస్థాయిలో క్రీడలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ శ్రీలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు మారాబత్తుల జమలయ్య, త్రిపుర నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ ఎంఆర్‌సి నందు వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఎంఇఓ ఎన్.దామోదర్‌ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం అంగవైకల్యం గల విద్యార్థులకు ట్రై సైకిళ్లు, వీల్‌చైర్స్‌ను పంపిణీ చేశారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా సిఆర్‌పిఎస్, ఐఇఆర్‌పిఎస్ వికలాంగుల పిల్లలకు వీటిని అందించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గరికపాటి బ్రదర్స్‌కు మంత్రుల పరామర్శ





ప్రజాపక్షం/ఖమ్మంరూరల్‌: శ్రీ చైతన్య గరికపాటి వెంకట్రావు, వివి డెవలపర్స్ అధినేత గరికపాటి ఆంజనేయప్రసాద్‌ను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం పరామర్శించారు. నవంబర్ 28న వారి తండ్రి గరికపాటి రాఘవయ్య మృతి చెందగా...పోలెపల్లి పంచాయతీ పరిధిలోని స్తంభాద్రినగర్‌లోని నివాసం వద్దకు వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రులు ఘన నివాళులర్పించారు. అలాగే గరికపాటి బ్రదర్స్, వారి తల్లి, శ్రీసిటీ సిఇఓ గరికపాటి విజయ్‌కు ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సాధు రమేష్‌రెడ్డి, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంఛార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, ఖమ్మంరూరల్ మండలం మాజీ సర్పంచ్ సంఘం అధ్యక్షులు బండి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా గురజాల గోపి నియామకం



ప్రజాపక్షం/మణుగూరు రూరల్‌: మణుగూరు పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల గోపిని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పాపర్తి ప్రసాద్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు మణుగూరు మాజీ సర్పంచ్ పూనెం సరోజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘానికి గ్రామ గ్రామాన బీసులకు బీసీలను రాజ్యాధికారం హక్కుల గురించి చైతన్య పరుస్తానని తెలిపారు. బీసీ సంక్షేమ సంఘంలో ఉన్నతమైన బాధ్యతను అప్పగించినందుకు మనసా వాచ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకెళ్తానని తెలిపారు. అలాగే బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకానికి ఈ సంఘం రాష్ట్ర, జిల్లా అధ్యక్షులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ సోమేశ్వర్ గౌడ్ పాపర్తి, అక్కినేడు ప్రసాద్ గౌడ్, కోశాధికారి పుల్లూరి సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్, సి హెచ్ చారీ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి పలు సమస్యలపై మెమోరాండం



ప్రజాపక్షం/జూలూరుపాడు: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జూలూరుపాడు పర్యటన సందర్భంగా సిపిఎం పార్టీ జూలూరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పలు సమస్యలపై మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్, పార్టీ మండల కమిటీ సభ్యులు గార్లపాటి వెంకటి, గడిదేశి కనకరత్నం, శాఖ కార్యదర్శి బోడ అభిమిత్ర, వలమల దానయ్య, ఇస్లావత్ బద్రు, పెరుమల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కేంద్ర ప్రభుత్వం డిజాస్టర్ మేనేజ్మెంట్ టీం తనిఖీ



ప్రజాపక్షం/అశ్వాపురం: వరదలతో నష్టపోయి, పాడైపోయిన పాఠశాలల తనిఖీలో భాగంగా అశ్వాపురం మండలంలో ఎంపీయూపీఎస్, ఎలకలగూడెం, జెడ్పిహెచ్ఎస్, మిట్టగూడెం పాఠశాలలను డిజాస్టర్ మేనేజ్మెంట్ సెంట్రల్ టీమ్ తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా పాడైపోయిన పాఠశాలల యొక్క భవనాలను, వరద ముంపుకు గురైన సామాగ్రి, పుస్తకాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ రిపోర్టును కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వనున్నట్లు డిజాస్టర్ మేనేజ్మెంట్ సెంట్రల్ టీం మెంబర్ ప్రదీప్ తెలిపారు. వీరితో పాటు విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్‌కుమార్, మండల విద్యాధికారి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలి

**దివ్యాంగుల దినోత్సవంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : పట్టుదలతో ముందడుగు వేసి దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం టిఎన్‌జీవోస్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా మహిళ శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులలో ఆత్మస్థైర్యం నింపడానికి క్రీడా పోటీలు దోహదపడతాయన్నారు. ఎందులోనూ తక్కువ కాదని ఎల్లప్పుడు అన్ని రకాల ఆటల పోటీల్లో పాల్గొనడానికి కలెక్టర్ సూచించారు. చిన్న, పెద్ద కష్టాలైనా ధైర్యంగా ఎదుర్కొనే గుండె ధైర్యం కలిగి ఉండాలన్నారు. ఏ కష్టమొచ్చినా కలెక్టర్‌గా కాకుండా ఓ కుటుంబ సభ్యునిగా మీకు అండగా ఉంటానని, ఎప్పుడైనా తనను కలవవచ్చునని కలెక్టర్ తెలిపారు. అర్హత మేరకు ప్రభుత్వ పథకాల ద్వారా దివ్యాంగులకు లబ్ధి చేకూర్చేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడు మీకు అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సర్దార్ పటేల్ మైదానంలో ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్‌రెడ్డి, స్వచ్ఛంద సేవా సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో రక్షక భటుల నిలయాలు..!





ప్రజాపక్షం/పెనుబల్లి: వివిం. బంజర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించే పోలీస్‌లకు, ఎస్సైకు 2001లో పోలీస్ శాఖ ద్వారా నివాస గృహాలను ఏర్పాటు చేశారు. ఆ నివాస గృహాల్లో పది మంది సిబ్బందికి, ఓ ఎస్సైకి ప్రత్యేకంగా క్వార్టర్ నిర్మించారు. నాడు లక్షలు వెచ్చించి నిర్మించిన పోలీస్ నివాస గృహాలు 23 సంవత్సరాలకే శిథిలావస్థలకు చేరుకోవడంతో నివాసముండేందుకు అనుకూలంగా లేకపోవడం, ఎప్పుడు కూలిపోతాయోననే ప్రాణభయంతో పోలీస్ సిబ్బంది అట్టి నివాస గృహాలను ఖాళీ చేసి, పెనుబల్లి, వీయం. బంజర్‌లో ప్రైవేట్‌గా అద్దెలు చెల్లించి ఉంటున్నారు. పోలీస్ నివాస గృహాల గోడల పగుళ్ళు స్లాబ్ పై భాగం నుండి పెచ్చులూడిపడటం, పోలీస్ క్వార్టర్స్ చుట్టూ పాములు తిరగటం వీటన్నింటినీ భరించలేక సిబ్బంది పోలీస్ నివాస గృహాలను ఖాళీ చేశారు. ప్రతి భవనం 30 ఏళ్ళు వినియోగంలోకి ఉండేలా ఇంజనీరింగ్ అధికారులు రూపకల్పన చేసి నిర్మిస్తారు. కానీ 15, 16 ఏళ్ళకే అట్టి నివాస గృహాలు శిథిలావస్థకు చేరడం, నాటి కాంట్రాక్టర్ యొక్క నిర్లక్ష్యం, నాణ్యత లేని నిర్మాణం జరగటం వలనే ఇలా జరిగిందనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఎస్సై క్వార్టర్ అయితే పదిహేనళ్ళకే పూర్తి స్థాయి శిథిలావస్థలోకి వెళ్ళింది. పోలీస్‌స్టేషన్‌కు దగ్గరలో నివాస గృహాలుండటం వలన అట్టి సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా ఉండేవి. ఇప్పుడు ప్రైవేట్‌గా అద్దె ఇళ్ళలో ఎక్కువ అద్దెలు చెల్లించి, నివాసం ఉండాల్సి వస్తుంది. కాంట్రాక్టర్ నాసిరకం మెటీరియల్, నాసిరకం సిమెంట్ వాడటమే దీనికి కారణంగా మండల ప్రజలు భావిస్తున్నారు. లక్షలు వెచ్చించి నిర్మించిన క్వార్టర్లు కాంట్రాక్టర్ కక్కుర్తితో పాటు ఇంజనీరింగ్ అధికారులు అమ్యామ్యాలకు అలవాటు పడి అట్టి భవనాలను నిర్మించారనే ఆరోపణలు వినవస్తున్నాయి. ప్రస్తుతం అవి కూలే దశలో ఉన్నాయి.

# వైరాలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ**



ప్రజాపక్షం/వైరా: స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతేగాక దివ్యాంగ బాలబాలికల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా జైపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగులకు అందిస్తున్న సహాయ సహకారాలను వివరించారు. అనంతరం దివ్యాంగ బాలబాలికలకు ఉపకరణాల పంపిణీ జరిగింది. సమగ్ర శిక్ష అభియాన్, తెలంగాణ ప్రభుత్వం వారు అందించిన వీల్ చైర్లు, రొలేటర్లు, వినికిడి యంత్రాలు గుర్తించిబడిన పిల్లలకు ఉచితంగా అందించడం జరిగింది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం జరిగింది. మండలంలోని దివ్యాంగ బాలికలకు డాక్టర్ శ్వేత సహాయ సహకారాలతో శానిటరీ నాప్కిన్స్ అందించడం జరిగింది. జిహెచ్ఎస్, వైరా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.మాధవరావు, హైస్కూల్ హెచ్ఎం.మల్లీశ్వరి, పిఎస్.ఇంచార్జి, ప్రధానోపాధ్యాయులు స్వప్న, ఉపాధ్యాయులు సైదులు, వాసు, లక్ష్మి ప్రత్యేక ఉపాధ్యాయులు సైదులు, వాసు, లక్ష్మి ప్రత్యేక ఉపాధ్యాయులు తాళ్లూరి రవికుమార్, శ్రావణి, ఐఈఆర్‌పి వల్లంకొండ అజిత, ఫిజియోథెరఫి జి.వసంత, ఓఎస్.పద్మావతి, సైదమ్మ, ఎంఆర్‌సి సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ పోస్ట్‌ను లంబాడీలకు కేటాయించాలి




ప్రజాపక్షం/పాల్వంచ: కొత్తగూడెం మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ పోస్ట్‌ను పాల్వంచ గిరిజన లంబాడీ సామాజికవర్గానికి కేటాయించాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ భద్రునాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం పాల్వంచ ప్రెస్ క్లబ్ నందు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడీ సామాజిక వర్గానికే మార్కెట్ కమిటీ ఛైర్మన్ పోస్టును కేటాయించాలన్నారు. అదే విధంగా దేవదాయ శాఖ ఇతర నామినేట్ పదవులను గిరిజన లంబాడీ సామాజిక వర్గానికి నామినేట్ పదవులు అవకాశం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర నాయకులు ఆంగోత్ నగేష్, జిల్లా నాయకులు బానోత్ ప్రతాప్, నునవత్ రాజా, బానోత్ వీరేందర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోతులతో భయం.. భయం..!





**వణికిపోతున్న గురుకుల విద్యార్థులు**

ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరులోని గురుకుల కళాశాలలో మరియు గిరిజన ఆశ్రమ పాఠశాల బీసీ వసతి గృహం కోతులతో భయం భయంగా ఉంటున్నారు. ఎన్ఎస్పి లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఐదో తరగతి నుంచి పదవ తరగతి వరకు 120 మంది విద్యార్థులు గురుకుల కళాశాలలో ఐదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 650 మంది విద్యార్థినిలు విద్యను అభ్యసిస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా ఎన్ఎస్పీలో కోతులు ఎక్కువగా ఉండటం వలన వసతి గృహం నుండి బయటకు రావాలంటే విద్యార్థులు, ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రతి సంవత్సరం అధికంగా వృద్ధి చెందడం వలన పెరగటం వలన కోతులు సంఖ్య పగలు రాత్రి భయం భయంగా ఉంటున్నారు. వీటి నుండి రక్షణ కొరకు విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు ప్రభుత్వానికి ఎన్నిసార్లు తెలియపరిచినా ప్రయోజనం లేకుండా ఉంటుందని ఉందని వారు పేర్కొంటున్నారు. ఈ ఆశ్రమ పాఠశాలల్లో ఎక్కువగా పేద నిరుపేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ విషయమై రాష్ట్ర ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా కూడా ప్రయోజనం లేకుండా పోతుందని ఇన్చార్జి ప్రిన్సిపల్ తెలుపుతున్నారు. విద్యార్థులు పలు దఫాలుగా కోతులు దాడికి గురై గాయాలు పాయలైనట్లు విద్యార్థులు ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు వసతి గృహం నుండి బయటకు రావాలంటే భయం భయంగా ఉంటున్నారు. ఈ విషయమై ప్రభుత్వానికి సోలార్ ఫెన్సింగ్‌కు ప్రతిపాదనలు పంపామని ప్రిన్సిపాల్ తెలిపారు.

# మహిళ ప్రాణాలు బలిగొన్న క్యాన్సర్ రాకాసి



**-అనాథలైన ఇద్దరు చిన్నారులు**
**-మేమున్నామంటూ ముందుకొచ్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులు**

ప్రజాపక్షం/కొణిజర్ల : క్యాన్సర్ వ్యాధితో బాధపడుతు వారం క్రితం మహిళ మృతిచెందిన సంఘటన మండల పరిదిలోని సింగరాయపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే సింగరాయపాలెం గ్రామానికి చెందిన కొమ్ము లత హైదరాబాద్‌లోని ఎంఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రిలో ఐదు నెలలుగా చికిత్సపొందుతు గత వారం రోజుల క్రితం మృతిచెందింది. ఆమెకు ఇద్దరు పిల్లలు వాళ్లు సింగరాయపాలెం హైస్కూల్ లో 6వ , 9వ తరగతి చదువుతున్నారు. కడు బీద కుటుంబం కావడంతో పాఠశాల ఉపాధ్యాయులు రూ 5 వేలు , 9వ తరగతి విద్యార్థిని , విద్యార్థులు రూ 2 వేల రూపాయలతో సరుకులు తో పాటు కొంత నగదును మంగళవారం కు అందించి కుటుంబానికి అండగా ఉంటామంటు ముందుకొచ్చారు. గత మూడు నెలల క్రితం కూడా అదే పాఠశాలలో చదువుతున్న అల్లీపురం గ్రామానికి చెందిన విద్యార్థి చిర్రా వెంకటేష్ కుటుంబానికి కూడా కొంత ఆర్థిక సహాయం అందించారు. ఉపాధ్యాయులు చదువు నేర్పడంతో పాటు ఇలాంటి కార్యక్రమాలు కూడా చేస్తున్నందున సింగరాయపాలెం గ్రామస్థులు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకపూడి లక్ష్మీ నారాయణ , ఆర్ వెంకటరామారావు , వి కృష్ణ మోహన్ , గడల భాస్కర్‌రావు , దశరథ , కె వెంకట్రావు , శ్రీనివాసరెడ్డి , ఫిజికల్ డైరెక్టర్ ఎం వెంకటేశ్వర్లు , మాధవి , నాగమణి , పద్మశ్రీ, సిహెచ్ వసంత , విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల గెలుపే లక్ష్యంగా పని చేయండి




**-ప్రజాపాలన విజయోత్సవ సభలో ఎమ్మెల్యే పాయం**

ప్రజాపక్షం/అశ్వాపురం: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవ సభ మంగళవారం అశ్వాపురంలోని ఎస్‌కేటి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పాయం ముందుగా రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి సుమారుగా ఏడాది కావస్తున్న తరుణంలో ఈ ప్రజా పాలన విజయోత్సవ సభను రాష్ట్రమంతట నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని ఉద్యోగులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు తదితర రంగాలలో ఉన్న ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల పట్ల, చేస్తున్న పనుల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వారి మాటలను , ఎవరు నమ్మటం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల అసూయతో వారు ఉన్నారని అన్నారు. రాబోయే పంచాయితీ ఎన్నికల్లో కూడా అశ్వాపురం మండలంలోని 24 గ్రామ పంచాయితీలో కాంగ్రెస్ జెండాను ఎగరువేయాలని గెలుపే లక్ష్యంగా పని చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త వారందరికీ తాను అండగా ఉంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ గుత్త అమిత్‌రెడ్డి, అశ్వాపురం మండల అధ్యక్షులు ఓరుగంటి భిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా ముఖంగా ఎమ్మెల్యేకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

ప్రజాపక్షం/బూర్గంపాడు: పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేసే అభివృద్ధి చూడలేక కొంత మంది బిఆర్ఎస్‌లో కనీస పదవులు లేని వ్యక్తి అసత్య పత్రికా ప్రకటనలు ఇస్తూ ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యేలను మంత్రులను విమర్శించడం సరైన పద్ధతి కాదని పినపాక బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల నాగమణి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కానీ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పైన గాని అనవసరమైన మాటలు మాట్లాడితే ఖబర్దార్ చూస్తూ ఊరుకోమని అన్నారు. అంబేద్కర్ వాదులు మనం చెప్పుకుంటూ సంఘాల పేరు చెప్పుకుంటూ అక్రమ వసూళ్లకు పాల్పడే వ్యక్తులకు అత్యంత పదవిలో ఉన్న పాయం వెంకటేశ్వర్లుని విమర్శించే స్థాయి లేదన్నారు. బిఆర్ఎస్ నాయకులము అని చెప్పుకునే వాళ్లు నోరు దగ్గర పెట్టుకుంటే బాగుంటుందని, తెలంగాన రాష్ట్రంలో పది సంవత్సరాల బిఆర్ఎస్ రాక్షస పాలన నియంత్ర పాలన ప్రజలు చూశారు కాబట్టి కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను విజయవంతంగ నెరవేరుస్తూ ప్రజాపాలన చేస్తుందని కాబట్టే తట్టుకోలేక అసత్యమైన ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుల చేతగాని పనులను ప్రజలు గమనిస్తూనే ఉంటారు, గత బిఆర్ఎస్ పాలనలో ఎంతో మంది విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, సిగ్గు లేకుండా కాంగ్రెస్ పార్టీపైన కానీ పినపాక అభివృద్ధి ప్రధాత, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుపైన గాని అనవసరమైన ఆరోపణలు చేస్తే మాత్రం సహించేది లేదని, అనవరమైన ప్రతికా ప్రకటన ఇచ్చిన వ్యక్తులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు మంత్రులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకపోతే కాంగ్రెస్ పార్టీ అభిమానులు, పాయం అభిమానుల ఆగ్రహానికి గురి కాక తప్పదని అన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ ఆళ్లపల్లి మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక





ప్రజాపక్షం/ఆళ్లపల్లి: జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హాతిరామ్ అధ్యక్షతన జరిగిన ఆసంఘ సమావేశంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు ఏ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బి సురేష్, ఉపాధ్యక్షులుగా కే కృష్ణ, జీ వసంత, కోశాధికారిగా డి నాగేశ్వరరావు, కార్యదర్శులుగా జి చంద్రావు, ఎస్‌కే నస్రిన్, జి వీరన్న బాబు, టి రాము, జె సుజాత, ఆడిటర్‌గా కే వేణుగోపాల్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా టీ నాగు ఏకీభవంగా ఎన్నికయ్యారు. మండల నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఏ రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టీఎస్ యుటిఎఫ్ సంఘంగా కృషి చేస్తానని ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం అందరికీ నాణ్యమైన విద్య అందించేందుకు మా సంఘం తరపున కృషి చేస్తానని అన్నారు.

## అతిథి ఉపాధ్యాయుల పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం



ప్రజాపక్షం/ఆళ్లపల్లి: ఆళ్లపల్లి మండలం అనంతోగు గ్రామ పంచాయితీ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో, పాఠశాలలో సిఆర్‌టి హింది, పిసిఆర్‌టి ఇంగ్లీష్ పోస్ట్‌లు ఖాళీ ఉండడంతో అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎస్‌ఓ బి సరోజిని ఓ ప్రకటనలో తెలిపారు. బయోడేటా పత్రం, ఆధార్ కార్డు, ఈ జిల్లాకు సంబంధించిన వారై ఉండాలన్నారు. బీఏస్సీ బీఈడీ, ఎంఏ కలిగి ఉండాలన్నారు. రిజర్వేషన్ లేదని, అన్ని కులాలకు చెందిన మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 2024245 విద్యా సంవత్సరానికి గాను మార్చి ఏప్రిల్ వరకు మాత్రమే పని చేయాల్సి ఉంటుందని, పర్మినెంట్ అధ్యాపకులు వస్తే వీరిని తొలగించడం జరుగుతుందన్నారు. స్థానిక కేజీబీవీలో 5డిసెంబర్ 2024 సాయంత్ర వరకు దరఖాస్తు అందజేయాలన్నారు. మెరిట్ లిస్టు మెమో ద్వారా అధ్యాపకులను సెలెక్ట్ చేయడం జరుగుతుందన్నారు.

## కొనుగోలు కేంద్రంలో ధాన్యం కాంటాలు



ప్రజాపక్షం/చంద్రుగొండ: మండల పరిధిలోని మద్దుకూరు గ్రామంలో గుంపెన సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటాలను మంగళవారం సొసైటీ వైస్ ఛైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ ప్రారంభించారు. ఈసందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని రైతులకు సూచించారు. దళారులకు ధాన్యాన్ని అమ్ముకోవద్దని, కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు దగ్గరుండి కాంటాలు వేయించాలన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయాలి




ప్రజాపక్షం/కారేపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చే ముందు అసంఘటిత రంగంలో పని చేస్తున్నటువంటి కార్మికులకు అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని టియుసిఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కార్మికుల జనవరి బాడీ సమావేశం ధరావత్ సక్రు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పని చేసినటవంటి లక్షల మంది కార్మికులకు ఎలాంటి చట్టాలు వర్తింపజేయక వారు బానిసలుగా పని చేసినటువంటి పరిస్థితి ఉన్నదని, వారికి కనీస వేతనం చట్టం కూడా అమలు చేసే పరిస్థితి లేదన్నారు. గ్రామ పంచాయితీలో పని చేస్తున్న కార్మికులకు గత మూడు నెలల నుండి వేతనాలు ఇవ్వకపోవడం వారి కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే వారికి వేతనాలు మంజూరు చేయాలన్నారు. అదే విధంగా మధ్యహ్న భోజనం వర్కర్స్ సైతం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టియుసిఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాసు, జిల్లా నాయకులు జోగ నాగేశ్వరరావు, వీరన్న, భాష, లక్ష్మ య్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ కాలేజీ యాజమాన్యం పుస్తకాల వితరణ

ప్రజాపక్షం/అశ్వాపురం: ఎస్ఆర్ కాలేజీ యాజమాన్యం అయిన వరదారెడి దాతృత్వంతో అశ్వాపురం మండలంలోనీ ప్రభుత్వ పాఠశాలైన నెల్లిపాక బంజర, మల్లెలమడుగు, సీతారాంపురం, అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ చేయడం చాలా సంతోషకరమని అన్నారు. కళాశాల యాజమాన్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మంత్రి

**ప్రజాపక్షం/జూలూరుపాడు:** రాష్ట్ర రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌లు మంగళవారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తో కలిసి పడమట నర్సాపురం గ్రామంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి, వారికి వంటలు మంచిగా చేసి పెడుతున్నారా లేదా, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ, వంటల్లో నాణ్యతను పరిశుభ్రతను పాటించాలని సూచించారు. స్థానికంగా ఉండని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జూలూరుపాడు తహశీల్దార్ తో మాట్లాడుతూ ఆయన వారానికి ఒకసారి వసతి గృహాలను పరిశీలించాలని ఆదేశించారు.



# దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం-నేలకొండపల్లి:** దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండల కేంద్రంలో దివ్యాంగుల ఆత్మగౌరవ భవనం వద్ద మంగళవారం దివ్యాంగుల దినోత్సవం ను నిర్వహించారు. పలువురు దివ్యాంగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో దివ్యాంగుల కు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అన్నారు. మండల కేంద్రంలో నిర్మించే దివ్యాంగుల భవన నిర్మాణం విషయం పై మంత్రి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు జేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, సంఘం నాయకులు రామకృష్ణ, భాస్కర్‌రావు, కొరివి వీరన్న, లక్ష్మి, రామారావు, పి.స్వామి, పిల్లి నాగరాజు, నాగేశ్వరరావు, తిరపమ్మ, గోపి తదితరులు పాల్గొన్నారు.



# వరి కోత మిషన్‌లో పడ్డ రైతు

**తీవ్ర గాయాలతో బయటపడ్డ వైనం**

**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** వరి కోసే యంత్రంలో ప్రమాదవశాత్తు పడి తీవ్ర గాయాలైన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్తానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలంలోని మంగాపురంతండా కు చెందిన గుగులోత్ శ్రీనివాసరావు అనే రైతు మంగళవారం వరి ని మిషన్ ద్వారా కోయిస్తున్నారు. కాగా ధాన్యం యంత్రం డబ్బా నిండి కింద పోవటంతో వాటిని సరి చేసేందుకు డబ్బా ఎక్కాడు. దీంతో ప్రమాదవశాత్తు షర్టు మిషన్ కు తగిలి లోపలికి గుంజుకుంది. దీంతో ఒంటినిండా గాయాలతో అలానే ఉండి పోయారు. ఆర్తనాధాలతో కన్నీరుమున్నీరు గా విలపించారు. గ్రామస్తులు అంతా కలిసి అతి కష్టం మీద మిషన్ నుంచి బయటకు తీశారు. నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకెళ్లి ప్రధమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.





# గొల్లపూడి వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు అన్నదానం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం గొల్లపూడి వృద్ధాశ్రమాల్లో వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రాయల నాగేశ్వరరావు తల్లి స్వరాజ్యలక్ష్మి జ్ఞాపకార్థం వృద్ధులకు మంగళవారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ మా అమ్మ జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు ఉండటం బాధాకరమని వృద్ధులను ఆదుకోవడంలోనే మానసిక సంతృప్తి కలుగుతుందని అన్నారు. రాయల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు ఈ రోజు అన్నదానం నిర్వహించడం ఓ మంచి కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్‌పెనుగొండ ఉపేంద్రరావు, కోశాధికారి మరికంటి రాంగోపాల్, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, వై.బుచ్చి రామారావు, రాయల వాసు, రాయల రోజా, రాయల శ్రీదేవి, ఆశ్రమ నిర్వాహకులు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని రామకృష్ణాపురం సమీపంలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాలు ప్రకారం... పెనుబల్లి మండలం గ్రామానికి చెందిన జోయినబోయిన నాగభూషణం (45) చిరు కూరగాయల వ్యాపారం ద్విచక్ర వాహనంపై ప్రతి రోజు చేసుకొని ఇంటికి వెళ్లే క్రమంలో వెనుక నుంచి హైదరాబాద్ టు సత్తుపల్లి వైపు వెళ్తున్న టాటా ఏస్ వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి భార్య, పిల్లలు ఉన్నారు. కల్లూరు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజాపాలన విజయోత్సవాల కళాబృందం యాత్ర

**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** మండలంలోని పలు గ్రామ పంచాయితీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి పర్యవేక్షణలో బొమ్మెర ముత్యం కళాబృందం ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్రను నిర్వహించారు. ఈ యాత్రలో భాగంగా ప్రభుత్వం అందించే పథకాలు ఆరు గ్యారెంటీలపై అవగాహన కల్పిస్తూ రైతులకు అందిస్తున్న పథకాలు, గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, స్వయం సహాయక బృందాలకు ఇంటింటికి కుటుంబ సమగ్ర సర్వే యువతకు ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇల్లు తదితర అంశాలపై ఆటపాటలతో అవగాహన కల్పించారు. కళాకారులు పమ్మి రవి, పాగి వెంకన్న, వెంకట్, నకిరికంటి యంగల కుమారి, గుగులోతు నీల, అమెరికా హుస్సేన్, తదితరులు ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పది విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్లు పంపిణీ

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో 9 ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్లు తోపుడు బండి ఫౌండేషన్ ఉషా సాధిక్, సామాజిక కార్యకర్త కిషోర్ దత్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోపుడు బండి ఫౌండేషన్ సాధిక్ అలీ మరణించినా కూడా ఆయన ఆశయాలు, లక్ష్యాలు సాధనకు, అదే విధంగా ప్రభుత్వ విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్న వారి సతీమణికి ఉపాధ్యాయులు, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# 5న అమరజీవి ఊట్ల సాంబయ్య వర్ధంతి

**ప్రజాపక్షం/ మధిర :** అమరజీవి కామ్రేడ్ ఊట్ల కొండయ్య నాటి నుంచి నేటి వరకు మడుపల్లి ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని, వారి ఆశలు, ఆకాంక్షలు అనుగుణంగా సిపిఐ ప్రజా సేవకు అంకితమైందని సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అన్నారు. ప్రజాక్షేత్రంలో ఉంటూ వారికి సేవలందించిన పార్టీలని ప్రజలు ఆదరిస్తారని, ఓట్ల కోసం, సీట్ల కోసం పాకులాడే పార్టీ కమ్యూనిస్టు పార్టీ కాదన్నారు.ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజలకు సేవ చేయటం కారణంగానే సిపిఐకి వందేళ్ల చరిత్రని అన్నారు. ఈనెల 5న మడుపల్లి మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ ఊట్ల సాంబయ్య 11వ వర్ధంతి వేడుకలు మడుపల్లి గ్రామంలో జరుగుతాయని పేర్కొన్నారు. వర్ధంతి వేడుకలకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మందడపు రాణి, బెజవాడ రవిబాబు తదితరులు పాల్గొంటారని, పార్టీ శ్రేణులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.




# టీటీడీ సభ్యుడిని కలిసిన వల్లూరిపల్లి వంశీకృష్ణ

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** టీటీడీ సభ్యుడు నన్నపనేని సదాశివరావును ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యులు వల్లూరిపల్లి వంశీకృష్ణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ప్రసాదాన్ని అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**ప్రజాపక్షం/ములకలపల్లి:** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ములకలపల్లి మండల విద్యావనరుల కేంద్రంలోని మండల విద్యాశాఖాధికారి జీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల గల పిల్లలకు కావలసిన సదుపాయలు వాళ్ళకు అందించే అన్ని రకాల అలవెన్స్, విద్య, వైద్యం, ఫీజీయోథెరఫీ సేవలు వీటితో పాటు పలు రకాల సేవలను గుర్తు చేశారు. అందరితో పాటు ప్రత్యేక అవసరాలు గల పిల్లలు కూడా అన్ని రంగాలలో ముందు ఉండాలని తెలిపారు. అదే విధంగా బడికి రాలేని మంచానికే పరిమితం అయిన పిల్లలకు ప్రతి శనివారం హోమ్ బెస్ విద్య అందించడం జరుగుతుందని వివరించారు. అలాగే స్వీట్స్, మిక్సర్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి పుల్లారావు, మండల పరిషత్ అధికారి రేవతి, మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# విద్యాశాఖ చైర్మన్ ఆకునూరి మురళి పర్యటన

**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలంలోని గొందిగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాల, జిపిఎస్ ప్రాథమిక పాఠశాలలో విద్యాశాఖ చైర్మన్ ఆకునూరు మురళి మంగళవారం పర్యటించి అక్కడ విద్యార్థులు యొక్క విద్యా ప్రమాణాలను పరిశీలించి అక్కడ ఉన్న ఉపాధ్యాయులతో చర్చించారు. అనంతరం విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యతతో కూడిన భోజనాన్ని పెడుతున్నారా లేదా అని సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థుల పౌష్టికతకు లోపం రాకుండా చూడాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ చైర్మన్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారీ, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీలింగ్ ఫ్యాన్లు వితరణ

**ప్రజాపక్షం/పాల్వంచ టౌన్:** లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ వారి ఆధ్వర్యంలో పాల్వంచలో గల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చదువుల కొరకు చుట్టు పక్కల పల్లెల నుండి వచ్చిన విద్యార్థుల సౌకర్యం కొరకు విద్యార్థులు భోజన సమయంలో డైనింగ్ హాలులో గాలి లేక ఇబ్బందులకు గురవుతున్నారు. కనుక డైనింగ్ హాలుకు అవసరమైన సీలింగ్ ఫ్యాన్లను లయన్ మాడిశెట్టి రాజ మనోహర్ , శ్రీదేవిల వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని క్లబ్ సెక్రటరీ లయన్ మాడిశెట్టి రాజమనోహర్ 4 ఫ్యాన్లను వితరణగా పాఠశాల హెడ్మాస్టర్ భద్రుకి అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు పోట్రూ సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు చెపుతున్న పాఠాలను శ్రద్ధగా విని ఉన్నత స్థితికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కోఆర్డినేటర్ ఆరుద్ర సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాస్ట్ ప్రెసిడెంట్ పాలక పాటి రోశయ్య చౌదరి, మరో పాస్ట్ ప్రెసిడెంట్ చేపూరి బ్రహ్మచారి , ప్రధానోపాధ్యాయులు భద్రునాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల, రైతుల రాజ్యం




## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలంలోని మంగళవారం పాలేరు ఎమ్మెల్యే మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన జిళ్ళ చెరువు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంవత్సరం క్రితం ఇదే రోజు పది సంవత్సరాల నిరంకుశ పాలనకు చరమగీతం పాడి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల, రైతుల రాజ్యం గడిచిన పది సంవత్సరాల్లో మాయమాటలు నమ్మి రాజ్యం అప్పగిస్తే సంపద కొల్లగొట్టారనీ 7 లక్షల కోట్ల అప్పు చేస్తే ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అప్పు కింద ప్రతి సంవత్సరం 6500 కోట్ల రూపాయలు కడుతుంది ఈ ప్రభుత్వం అన్నారు. 27 రోజుల్లో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం ఇంకా యువతకు 53 వేల ఉద్యోగాలు ఇచ్చామనీ రెండు వందల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్, ఆర్టీసీ బస్సు లో మహిళలకు ఉచిత ప్రయాణం ఇచ్చిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అన్నారు. వరి వేస్తే ఉరి అని గత ప్రభుత్వం అంటే ఇందిరమ్మ ప్రభుత్వం 500 బోనస్ ఇచ్చింది. గతంలో ధాన్యానికి తరుగు తీస్తే ఇప్పుడు ఒక్క కేజీ కూడా తరుగు తీయలేదు అని ఇంకా రైతు భరోసా సంక్రాంతి తరువాత ఇస్తామని ముఖ్య మంత్రి చెప్పారు అని మంత్రి పొంగు లేటి అన్నారు. ఈ నెల 5న యాప్ ఒపెన్ చేస్తున్నాం. ప్రతి గ్రామానికి బృందాలు వస్తాయి. 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం చేయిస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచలేదు ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక పెంచాం. రాష్ట్ర వ్యాప్తంగా 66 లక్షల 77 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తే 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది. రైతులు మోములో ఆనందం చూస్తున్నమ్ ఉన్నారు ఇంకా గత పెద్దల నిర్ణయాలు పెద్దోళ్ల కోసం ఉండి పేదవాళ్ళను మర్చిపోయారు. ఈ ప్రభుత్వం పేదవారి శ్రేయస్సు కోసం పని చేస్తుంది. పార్టీలకు అతీతంగా పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. గత ప్రభుత్వం పదేళ్లలో గ్రామాల్లో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. మొదటి విడత లో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తున్నమ్, రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 99 వేల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం వచ్చింది. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఏ దళారికి రూపాయి ఇవ్వాల్సిన పనిలేదు. ప్రభుత్వం పేదవారికి ఇళ్ళు ఇచ్చితీరుతుంది. రాబోయే నాలుగు సంవత్సరాలు కూడా ఈ ప్రభుత్వం ఉండే విధంగా పనిచేస్తాం. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్నీ అమలు చేస్తున్నాం అని పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర డైరీ కార్పొరేషన్ ఛైర్మన్, ప్రజాపాలన విజయోత్సవ నియోజవకర్గ ఇన్‌చార్జ్ అమిత్‌రెడ్డి, నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు సత్యనారాయణ స్వామి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున బాణసంచ కాల్చి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, దేశానికి అన్నం పెట్టే రైతన్న సుభిక్షంగా ఉండాలన్న సంకల్పంతో 20వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని, ఇంకా రెండు లక్షలపైన రుణాలు ఉన్న రైతులకు కూడా సంక్రాంతి లోపు రుణమాఫీ చేస్తామని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసి చూపిస్తున్న ఘతన కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వాన్ని దని తెలిపారు. వర్గ విభేదాలు లేకుండా అందరూ ఐకమత్యంగా ఉండాలని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, రాబోయే పంచాయితీ ఎన్నికల్లో ఏకతాటిపై ప్రతి గ్రామంలో పార్టీ గెలుపుకు కృషి చేయాలని కార్యకర్తలను తెలిపారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఐఎన్‌టియూసి రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర్‌రెడ్డి, సొసైటీ మాజీ ఛైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్, జిల్లా లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ కమిషన్, జిల్లా కన్వీనర్ భజన సతీష్‌కుమార్, పినపాక నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి, టిపిసిసి సభ్యులు చక్రవర్తి, మాజీ జెడ్‌పిటిసి బట్టా విజయ్‌గాంధీ, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు పిచ్చిరెడ్డి, పూలపెల్లి సుధాకర్‌రెడ్డి, భజన ప్రసాద్, ఎడమకంటి సుధాకర్‌రెడ్డి, బెల్లకొండ వాసుదేవరావు, బెల్లంకొండ రామారావు, కణితి కృష్ణ, వెంకటనారాయణ, మోహన్‌రెడ్డి, ఇంగువ రమేష్‌రెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్జరీ సంతకాలతో కార్మికులను మోసం చేసింది ఐఎన్‌టియుసి

**-అక్రమ సభ్యత్వం రికవరీ నిలిపివేయండి**
**-అధికారి సంతకం, సింగరేణి ముద్ర లేని ఆథరైజేషన్ లేఖలను ఎలా అనుమతించారు?**
**-వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగా వెంకట్**




**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** ఫోర్జరీ సంతకాలతో సభ్యత్వ అంగీకార పత్రాలు సమర్పించి ఐఎన్‌టియుసి సంఘం ఆర్థిక దోపిడిని ప్రారంభించిందని, దీనిపై సింగరేణి యాజమాన్యం స్పదించి తక్షణమే రికవరీకి నిలుపుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలని సింగరేణి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి వంగా వెంకట్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ కార్యాలయం శేషగిరి భవన్‌లో మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలకు కార్మికుడి అనుమతితో ఆథరైజేషన్ లెటర్ ద్వారా ప్రతినెలా వేతనం నుంచి రికవరీ చేసి సంఘాల ఖాతాలోజమ చేయాల్సి ఉంటుందని, ఇందుకు విరుద్ధగా ఐఎన్‌టియుసి సంఘం అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. ముద్రించిన ఆథరైజేషన్ లెటర్లు యాజమాన్యానికి సమర్పిస్తే సింగరేణి యాజమాన్యం ముద్ర, పర్సనల్ జనరల్ మేనేజర్ సంతకం చేసిన అనంతరం యూనియన్లకు అందించిన తర్వాత కార్మికుడి నుంచి సంతకం తీసుకొని యాజమాన్యానికి సమర్పించాల్సి ఉంటుందని, ఆ లేఖల ద్వారా నెలకు ఆ కార్మికుల నుంచి రూ.50లు చొప్పున రికవరీ చేసి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందన్నారు. దీనికి భిన్నంగా అధికారుల సంతకం, సింగరేణి యాజమాన్యం ముద్ర లేకుండానే ముందస్తుగా కార్మికుల సంతకాలతో సమర్పిస్తే రెండు నెలలకు సంబంధించి సభ్యత్వం రికవరీ చేశారని ఇది సరైంది కాదన్నారు. ఫోర్జరీ సంతకాలు, అధికారి సంతకం, సింగరేణి స్టాంపు లేకుండా రికవరీ చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని, దీనిపై విచారణ జరిపి నష్టపోయిన కార్మికులకు న్యాయం చేయాలని, రికవరీ చేసిన సొమ్మును తిరిగి కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.వీరస్వామి, కొత్తగూడెం, కార్పొరేట్ బ్రాంచిల కార్యదర్శులు వట్టికొండ మల్లికార్జున్‌రావు, రమణమూర్తి, నాయకులు కె.రాములు, సందెబోయిన శ్రీనివాస్, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు





**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** మండలంలోని ఎర్రగుంట ప్రాథమిక పాఠశాల నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఐఈఆర్‌పి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు చిత్రలేఖనం, పరుగు పందెం మొదలగు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అనేక పథకాలను ఏర్పాటు చేస్తుందని, వాటిని అందరూ ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం ఆటపాటలతో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డా ప్రియాంక, ఎర్రగుంట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసుంధర, ఉపాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 5వ వార్డులో కొనసాగుతున్న విజయోత్సవాలు




**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీలో జరుగుతున్న ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా మూడోరోజు ఐదో వార్డులో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, మున్సిపాల్ కమీషనర్ వేణు ఆధ్వర్యంలో గాంధీచౌక్, లైబ్రరీ ప్రాంతాల్లో అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలను శుభ్రపరిచి అక్కడ రంగురంగుల ముగ్గులు వేయించి ఆ ప్రాంతాల్లో మూత్రవిసర్జనలు చేయకుండా చెత్త వేయకుండా ఆ పరిసర ప్రాంతాల ప్రజలకు తగిన వేయకుండా ఆ పరిర ప్రాంతాల ప్రజలకు తగిన సూచనలు చేశారు. ఈ విజయోత్సవాల్లో భాగంగా మన వార్డు మన ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కౌన్సిలర్ మాదినేని సునీత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్, మున్సిపాలిటీ శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో సిబ్బందికి సన్మానం





**ప్రజాపక్షం/వైరా:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం వైరా మున్సిపాలిటీలో మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు అధ్యక్షతన మున్సిపాల్ సిబ్బందికి సన్మాన కార్యక్రమం మున్సిపాల్ కార్యాలయం నందు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్‌చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటనర్సిరెడ్డి, పమ్మి అశోక్‌తో పాటు పలువురు మున్సిపాల్ సిబ్బంది, ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొని మున్సిపాల్ సిబ్బందికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపాల్ కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారి కార్తీకకు సన్మానం చేసిన బిఆర్‌టియూ యూనియన్, మిత్రబృందం







**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఆదివారం ఒకటవ తారీకు అథ్లెటిక్ అసోసియేషన్ స్టేట్ లెవెల్ 2024 స్టేట్ సబ్ జూనియర్ కాంపిటీషన్‌లో మంచిర్యాలలో జరిగినటువంటి కేటగిరిలో ఐటిసి భద్రాచలం పబ్లిక్ స్కూల్ నాలుగో తరగతి చదువుతున్న బిట్ర కార్తీక జావలిన్ త్రోలో స్టేట్ సెకంట్ ప్రైజ్ గెలుపొందింది. అయితే స్టేట్ అసోసియేషన్ వారు సిల్వర్ మెడల్‌తో పాటు సర్టిఫికెట్స్ బహురించారు. ఈ విషయం తెలుసుకున్న ఐటిసి బిఆర్‌టియూ యూనియన్ అధ్యక్షులు సానికొమ్ము శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వారి యూనియన్ సభ్యులతో కలిసి చిన్నారి కార్తీకను శాలువాతో పుష్పగుచ్ఛంగా అందజేసి, చిరు సన్మానం చేశారు. ఈసందర్భంగా బిఆర్‌టియూ అధ్యక్షులు శంకర్‌రెడ్డి మాట్లాడుతూ ముమ్ముందు చిన్నారి కార్తీక అటు స్కూలుకు, ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టాలని, ఇంకా ఉన్నత చదువులు, చదివి మరెన్నో బహుమతులు గెలుచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఐటిసి సిఐటియు యూనియన్ అధ్యక్షులు కేతనపల్లి ప్రవీణ్, సతీష్, పోటు నరసింహారావు, వెంకట్‌నారాయణ, సురేష్, కోమటిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, సత్యనారాయణ, దయాకర్, ఎం నరేష్, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ పరిశ్రమ పనులు మొదలు పెట్టండి



### గోద్రెజ్ కంపెనీ అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** పామాయిల్ పరిశ్రమ పనులు వెంటనే మొదలు పెట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కొణిజర్ల మండలంలోని అంజనాపురంలో నిర్మించే పామాయిల్ పరిశ్రమకు సంబంధించి మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన క్యాంపు కార్యాలయంలో గోద్రెజ్ కంపెనీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఆయిల్ పాం సాగు అధికమవుతుందని మంత్రి తెలిపారు. ప్రైవేటు రంగంలో కూడా పామాయిల్ పరిశ్రమను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. తెలంగాణలో 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. అంజనాపురంలో పామాయిల్ పరిశ్రమ, సీడ్ గార్డెన్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని మంత్రి సూచించారు. పరిశ్రమకు సంబంధించిన మ్యాపును మంత్రి పరిశీలించారు. జిల్లాలో కూడా పామాయిల్ సాగును పెంచేందుకు రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కంపెనీ ప్రతినిధులు కూడా రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ పామాయిల్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో గోద్రెజ్ కంపెనీ అధికారులు సొగత్ అయోగ్, చావా వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గుత్తా వెంకటేశ్వర్లు, సొసైటీ ఛైర్మెన్లు తాతా రఘురాం, రావూరి సైదబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల్లో ఐక్యతను పెంచుతాయి

### ఆర్టీసి ఆర్ఎం సరిరామ్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఉద్యోగుల్లో ఐక్యతను పెంచేందుకు వన సమారాధన వంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆర్టీసి ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ.సరిరామ్ తెలిపారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం డిపో ఆవరణలో వన భోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ ఉద్యోగుల్లో ఐక్యతను పెంచేందుకు వన భోజనాల కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఎప్పుడు విధులు, పని ఒత్తిడిలో ఉండే ఉద్యోగులు,కార్మికులకు ఇలా అందరూ ఒక దగ్గర చేరి సరదాగా గడపటం మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం భవాని ప్రసాద్, డిఎం దినేష్‌కుమార్, అకౌంట్స్ ఆఫీసర్ బాలస్వామి, పర్సనల్ ఆఫీసర్ జివిఎస్ నారాయణ, అసిస్టెంట్ మేనేజర్, ఆర్టిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖమంత్రిని కలిసిన భూ నిర్వాసితులు



### హామీ ప్రకారం రైతులకు న్యాయం చేస్తా : తుమ్మల

**ప్రజాపక్షం/ఏన్కూరుః** మండలంలో సీతారామ ప్రాజెక్ట్ లింకు కెనాల్‌లో భూములు కోల్పోయిన రైతులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ భూమి కోల్పోయిన రైతులకు డబ్బులు ఇప్పించాలని మంత్రి తుమ్మలను కోరారు. తమకు ఇచ్చిన మాట ప్రకారం న్యాయంచేయాలని కోరారు. ఒక్కో ఎకరానికి రూ.25లక్షల నుంచి రూ.30లక్షల వరకు చెల్లించాలని రైతులు మంత్రిని కోఆరు. తక్షణమే స్పందించిన ఆయన కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సీతారామ ప్రాజెక్ట్ క్రింద భూములు కోల్పోయిన రైతులను, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌తో కలిసి మాట్లాడి త్వరలోనే రైతులకు డబ్బులు వచ్చే విధంగా చూడాలన్నారు. అవసరమైతే ముఖ్యమంత్రితో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు మేడా ధర్మారావు, ఆది నర్సింహారావు, వెనిగండ్ల శ్రీహరి, జవ్వాది నాగేశ్వరరావు, మాలోతు నర్సింహారావు, ఆది పూర్ణయ్య, యంద్రాతి శ్రీనివాసరావు, గోసు రామకృష్ణ, నునావత్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనే లక్ష్యం

### -డిఎంఅండ్‌హెచ్‌వో కళావతిబాయి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కుష్టు వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ కళావతిబాయి తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కుష్టు వ్యాధి గుర్తింపు కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని ఆమె తెలిపారు. మంగళవారం ఖమ్మం నగరంలోని ఖానాపురంలో కొనసాగుతున్న కుష్టు వ్యాధి (ఎల్‌సిడిసి) సర్వేను డిఎంఅండ్‌హెచ్‌వో కళావతిబాయి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపుకు సర్వే చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈనెల 15 వరకు నిర్వహించనున్న సర్వేలో వైద్య సిబ్బందికి ప్రజలు సహకరించి వివరాలు తెలపాలన్నారు. స్పర్శ లేని మొద్దుబారిన మచ్చలు ఉంటే వాటి వివరాలను సిబ్బందికి తెలపాలన్నారు. సిబ్బంది గుర్తించిన వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సమాచారం అందించాలని తెలిపారు. సర్వేను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖానాపురం పల్లెదవాఖానా వైద్యులు శ్రేయ, డిపిఎంవోలు బోజ్యా, కృష్ణ, సిహెచ్‌వో జి. రమాదేవి, హెల్త్ సూపర్ వైజర్లు శ్రీనివాస్, తాళ్లూరి శ్రీకాంత్, చావా రజని, ఏఎన్ఎం ప్రమీలరాణి, ఆశా కార్యకర్త ఉమా, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న వితంతు పింఛన్లు విడుదల చేయాలని ఆందోళన





**ప్రజాపక్షం/వైరాః** మహిళా సంఘం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న వితంతువు పెన్షన్లు వెంటనే ఇవ్వాలని వైరా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాలో మాజీ ఎంపిపి బొంతు సమత మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం రాకముందు నుంచి పెండింగ్‌లో ఉన్న ఆన్‌లైన్‌లో అయి ఇంతవరకు రాలేదని భర్తను కోల్పోయి కుటుంబాలు పోషించుకోలేక మహిళల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కాని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు ప్రకారం వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా సంఘం నాయకురాలు మాజీ ఎంపిపి బొంతు సమత మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ పరిధిలో గత ఐదు సంవత్సరాల నుంచి భర్తలు చనిపోయిన వితంతువు మహిళలు ఆసరా పెన్షన్లు మంజూరు కాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపాలిటీ ఆఫీసులో ఆన్‌లైన్ రికార్డ్ చేసిన ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ జాబితాలో పేర్లు మిస్ అయి నేటికి ఆసరా పెన్షన్లు రావడం లేదు. వెంటనే ఆసరా పెన్షన్లు మంజూరు చేసి ఇబ్బందుల్లో ఉన్న వితంతువు మహిళలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మహిళా సంఘం సీనియర్ నాయకురాలు, మచ్చా మణి, మహిళా సంఘం పట్టణ కార్యదర్శి తోట క్రిష్ణవేణి, కమిటీ సభ్యులు కాంసాని మల్లికాంబ, బత్తుల ప్రమీల, భూక్యా విజయ, చింతనిప్పు సులోచన, తాటి కృష్ణకుమారి, సేవా కళావతి ప్రియాంక, మాడపాటి సుజాత, సుభద్ర, బిబి.వెంకటరమణ, ప్రసన్న, లక్ష్మి తులసి, అమీరున్నీసా తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెంలో ఇంటింటి సమగ్ర సర్వే డేటా ఎంట్రీ 97 శాతం పూర్తి



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వే డేటాను పకడ్బందీగా ఆన్లైన్ ఎంట్రీని చేపడుతున్నామని మండల అభివృద్ధి అధికారి ఎస్కే సిలార్ సాహెబ్ పేర్కొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిరుమలాయపాలెం ఎంపీడీవో కార్యాలయం తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయంలో ప్రైవేట్ కాలేజీలలో సర్వే పకడ్బందీగా 52 మంది కంప్యూటర్లు ఆపరేటర్లతో డేటా ఎంట్రీ ప్రక్రియ నడుస్తుందని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ నిర్దేశించిన సమయం కల్లా డేటా ఎంట్రీ పూర్తి అవుతుందని ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా 40 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న గ్రామాలలో 22 వేల 328 కుటుంబాలను సర్వే చేయగా ఇప్పటివరకు 97 శాతం ఆన్లైన్ ప్రకారం పూర్తి అయిందని ఎంతో పకడ్బందీగా ఎలాంటి లోపాలకు తావు లేకుండా ఎంట్రీ ప్రక్రియ నడుస్తుందని వివరించారు.

# దొడ్డు రకాల ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెంచాలి



**ప్రజాపక్షం/వైరాః** వైరా మండలంలో 20వేల ఎకరాల్లో వరి పంట సాగు అయితే దానిలో 9వేల ఎకరాల్లో దొడ్డు రకాలు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైరా మండలంలో ఏర్పాటు చేసిన 21 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రెండు మాత్రమే దొడ్డు రకాల ధాన్యం కొనుగోలుకి అవకాశం ఉందని, దీనివలన దొడ్డు రకాల ధాన్యం రైతులు అతి తక్కువ ధరకు అమ్ముకునే స్థితికి వ్చిందని దొడ్డు రకాల కొనుగోలు కేంద్రాలు పెంచాలని,గ త 20 రోజుల క్రితం రైతులు వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ దృష్టికి తీసుకొచ్చిన వ్యవసాయశాఖ స్పందించలేదని కొనుగోలు కేంద్రాలు పెంచకపోతే వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం రైతులను కదిలించి ముట్టడి చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ రూ.2క్షలలోపు కూడా పూర్తిస్థాయిలో కాలేదని అన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో సర్వే నిర్వహించి రైతులు నుంచి అభిప్రాయాలు సేకరించాలని నిర్ణయించారు. రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈస మావేశంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, మండల అధ్యక్షులు మేడా శరబంది, జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ, బాణాల శ్రీనివాసరావు, షేక్ జానిమియా, యనమద్ది రామకృష్ణ,వడ్లమూడి మధు, షేక్ మజీద్, బి.రెహాన తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె చేస్తాం



**ప్రజాపక్షం/ఏన్కూరుః** ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులు సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె చేస్తామని ఆ సంఘం మండల అధ్యక్షుడు భూక్యా లచ్చిరాం కృష్ణప్రసాద్ తెలిపారు. మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావుకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ప్రకటించిన ఈ నెల6 తేదీ నుంచి సమ్మెకు కూర్చుంటామని టిఎస్ఎస్‌యుఎస్ మండల కమిటీ తరపున తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సంఘం మండల అధ్యక్షుడు భూక్యా లచ్చి, రామకృష్ణప్రసాద్, మెసెంజర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రగిరిరావు, సిఆర్పీలు సుమన్, శివాజి, హరిత, లతా, సాంబయ్య, రమేష్, శోభన్, రాదా, కుమారి, అపర్ణ, కవిత, స్రవంతి, నీలావతి, మంగతాయారు, రాధిక తదితరులు పాల్గొన్నారు.